అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 357 | బుధవారం 3 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్

**మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం యోచిస్తోంది’**

**బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో మీరే ఆలోచించండి**

- “బీఆర్ఎస్ లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలేశ్వరమైపోయింది
- కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ ఎలా ఉంది
- కేసీఆర్ హయాంలో రేషన్ కార్డు కావాలంటే దొర గడీ ముందు చేతులు కట్టి నిల్చోవాల్సిన పరిస్థితి
- ఆనాడు దొడ్డుబియ్యం ఇస్తే, మనం ఈరోజు 3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి సిద్ధిపేట**

రూ.262.78 కోట్లతో హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. 2001లో ఈ ప్రాంతం నుంచే తెలంగాణ ఉద్యమం ప్రారంభమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హుస్నాబాద్ ప్రజల అభిమానం మరవలేనన్నారు. “మీ ఓటుతో దుర్మార్గపు పాలనకు చరమగీతం పాడి, కాంగ్రెస్ ప్రజాపాలనను తీసుకొచ్చిన రోజు డిసెంబర్ 3. మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేశాం. మరో 40 వేల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం యోచిస్తోంది” అని రేవంత్ చెప్పారు. “బీఆర్ఎస్ లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కూలేశ్వరమైపోయింది. కాంగ్రెస్ హయాంలో కట్టిన ఎస్సారెస్పీ ఎలా ఉంది. బీఆర్ఎస్ కట్టిన కాళేశ్వరం ఎలా ఉందో మీరే ఆలోచించండి. దేశంలో భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకూ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులే ఇవాళ వ్యవసాయ రంగాన్ని - మిగతా3లో





## కొత్త ఫోన్‌లలో ‘సంచార్ సాథీ’ తప్పనిసరేం కాదు

- కేంద్ర టెలికామ్ విభాగం ప్రకటన
- సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు
- సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారు
- తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది
- యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడి

## జగన్ హయాంలో భూ రికార్డులు తారుమారు

- సీఎం చంద్రబాబు ఫైర్
- వ్యవసాయ రంగం బలోపేతానికి పంచసూత్రాలు..
- గత పాలనను సరిదిద్దుతాం: సీఎం చంద్రబాబు
- ‘రైతన్నా.. మీ కోసం’ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం
- అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించిన సీఎం
- సంక్రాంతి నాటికి రాష్ట్రంలోని రోడ్లపై గుంతలు ఉండవని వెల్లడి
- ఏపీ వ్యవసాయ ఉత్పత్తులను గ్లోబల్ బ్రాండ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న చంద్రబాబు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి తూర్పుగోదావరి**

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ హయాంలో వ్యవసాయం అస్తవ్యస్థం అయ్యిందని విమర్శలు చేశారు. ఇవాళ (బుధవారం) తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజక వర్గంలోని నల్లజర్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. అనంతరం మీడియాతో ప్రసంగించారు సీఎం చంద్రబాబు. వైసీపీ హయాంలో భూ రికార్డులు తారుమారు చేశారని ఆరోపించారు. ఇష్టం ఉంటే భూరికార్డులు అలాగే ఉంచారని.. భూములు కబ్జా చేయాలనుకుంటే 22ఏ విధానం అనుసరించారని ఆరోపించారు. వైసీపీ నేతలు ప్రభుత్వ భూములను ఆక్రమించారని - మిగతా3లో




## ఏపీలో ఎన్నికల హడావుడి.. షెడ్యూల్ విడుదల

**ఈ నెల 29వ తేదీతో ప్రస్తుత అప్సా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి ప్యానెల్ పదవీ కాలం ముగియనుంది.**

**ఈ క్రమంలో ఎన్నికలను ఈ నెల(డిసెంబరు) 23వ తేదీన నిర్వహించాలని అప్సా కార్యవర్గం నిర్ణయం**

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఈ నెల 23వ తేదీన జరగనున్నాయి. ఏపీ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం ఎన్నికల నిర్వహణపై అప్సా అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డి అధ్యక్షతన కార్యవర్గం బుధవారం సమావేశమైంది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ నెల 29వ తేదీతో ప్రస్తుత అప్సా అధ్యక్షుడు - మిగతా3లో



## డిసెంబర్ 4న తిరుమలలో కార్తీక పర్వ దీపోత్సవం

**కార్తీక పౌర్ణమి గరుడ సేవ రద్దు**

**అంకుశం న్యూస్ తిరుమల డిసెంబర్ 3**

తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబర్ 4వ తేదీన సాలకట్ల కార్తీక పర్వదీపోత్సవాన్ని టీటీడీ ఘనంగా నిర్వహించనుంది. కార్తీక పౌర్ణమినాడు శ్రీవారికి సాయంకాల కైంకర్యాలు, నివేదనలు పూర్తి అయిన తరువాత ఈ దీపోత్సవం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ప్రతి నెలా నిర్వహించే పౌర్ణమి గరుడ సేవను, సహస్ర దీపాలంకరణ సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ సందర్భంగా సాయంత్రం 5 గంటల నుండి 8.30 గంటల వరకు నేతి వత్తులతో దీపాలను వెలిగించి ఛత్రచామర, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా విమాన ప్రదక్షిణం చేస్తూ ఆనంద నిలయంలో శ్రీవారికి హారతి ఇస్తారు. ఆ తర్వాత వరుసగా గర్భాలయంలో అఖండం, కులశేఖర పడి, రాములవారి మేడ, ద్వార పాలకులు, గరుడాళ్వారు, వరదరాజస్వామి సన్నిధి, వకుళమాత, బంగారుబావి, కల్యాణ మండపం, సభ అర, తాళ్లపాక అర, భాష్యకారుల సన్నిధి, యోగ నరసింహస్వామి, విష్వక్సేనులు, చందనం అర, పరిమళం అర, వెండి వాకిలి, ధ్వజస్తంభం, బలి పీఠం, క్షేత్ర పాలకుల సన్నిధి, తిరుమలరాయ మండపం, పూలబావి, రంగనాయక మండపం, మహాద్వారం, బేడి ఆంజనేయస్వామి, శ్రీవరాహస్వామి ఆలయం, స్వామి పుష్కరిణి వద్ద దీపాలను ఏర్పాటు చేస్తారు.

ఋఋఋఋ

## అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలి

- జన సైనికులకు కీలక సూచనలు చేసిన పవన్ కల్యాణ్
- గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ వరకు కమిటీల ఏర్పాటు
- ప్రతి కమిటీలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యత ఉండాలన్న పవన్
- అంతర్గత సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఉండాలని సూచన



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి**

జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అభివృద్ధిలో క్రియాశీలక భాగస్వాములు కావాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నేతలతో ఆయన సమావేశమై పార్టీ నిర్మాణంపైనా, భవిష్యత్ కార్యాచరణపైనా పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. పంచాయతీ నుంచి పార్లమెంట్ నియోజకవర్గం వరకు స్థానిక అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ లక్ష్య సాధన కోసం గ్రామ స్థాయి నుంచి పార్టీ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు పవన్ తెలిపారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో ఒక కమిటీని నియమించాలని, వారు స్థానిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని చెప్పారు. ఇదే తరహాలో మండల, అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో కూడా కమిటీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. - మిగతా3లో

# ఏపీలో బుల్లెట్ రైళ్లు.. కర్నూలులో శంకుస్థాపన అడుగులు

**కర్నూలు :** దేశవ్యాప్తంగా బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్‌ను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగా ఈ ఏడాది ఆగస్టులో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లకు ప్రాథమిక అనుమతులు మంజూరు చేసింది. హైదరాబాద్- బెంగళూరు కారిడార్‌కు సంబంధించి ఏపీలో ఉన్న 263 కిలోమీటర్ల మార్గంలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరించే పనులు ప్రారంభమైనట్లు సమాచారం. ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే గంటకు 320 కిలోమీటర్ల వేగంతో కర్నూలు నుంచి బెంగళూరుకు కేవలం గంట 20 నిమిషాల్లో చేరుకోవచ్చు.దేశంలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాల కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. అందులో భాగంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టి మార్పులకు శ్రీకారం చుట్టింది. అంతేకాకుండా ప్రపంచంతో పోటీ పడేలా బుల్లెట్ రైళ్లు తీసుకొస్తోంది. ఇప్పటికే ముంబై-అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ ట్రైన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దేశంలో బుల్లెట్ రైళ్ల నెట్‌వర్క్ మరింత విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్- బెంగళూరు కారిడార్లను ప్రకటించింది. ఈ రెండు బుల్లెట్ రైలు ప్రాజెక్టులకు దాదాపు రూ. 5.5 లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ క్రమంలో హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి.హైదరాబాద్- బెంగళూరు బుల్లెట్ ట్రైన్ కారిడార్ మొత్తం పొడవు 605 కిలోమీటర్లు. ఇందులో 263 కిలోమీటర్ల మార్గం ఆంధ్రప్రదేశ్‌లో ఉంటుంది. ఉమ్మడి కర్నూలు జిల్లా మీదుగా ఈ మార్గం ఉంది. ఈ కారిడార్‌కు సంబంధించి ప్రాథమిక సర్వే పనులు ప్రారంభమయ్యాయి. బుల్లెట్ రైళ్లు పరుగెత్తడానికి అనువైన ట్రాక్ నిర్మాణం కోసం..



ఏపీలో పలు చోట్ల మట్టి నమూనాలు సేకరిస్తున్నారు. ఈ సర్వే పూర్తయ్యాక తదుపరి ప్రక్రియ కొనసాగుతుంది. బుల్లెట్ రైలు గరిష్ఠ వేగం గంటకు 350 కిలోమీటర్లు. భద్రతా కారణాల రీత్యా 320 కిలోమీటర్ల వేగంతోనే నడుపుతారు. ఈ వేగం తట్టుకునేలా అనువైన ట్రాక్ నిర్మించాల్సి ఉంటుంది.నిర్దేశించిన వేగంతో బుల్లెట్ రైలు దూసుకెళ్లాలంటే.. ట్రాక్ పటిష్ఠంగా ఉండాలి. అందుకోసం సాయిల్ టెస్టింగ్ (మట్టి పరీక్షలు) చేస్తారు. ట్రాక్ నిర్మించే ప్రదేశంలో జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు చేస్తారు. డ్రిల్లింగ్ చేసి మట్టి, బండరాళ్ల నమూనాలు సేకరిస్తారు. అనంతరం ఆ మట్టి ఏ రకానికి చెందింది, అందులో తేమ ఎంత మేర ఉంది, స్వెల్ ప్రెషర్ ఎంత ఉందని విశ్లేషిస్తారు. బుల్లెట్ రైలు ట్రాక్ నిర్మాణంలో మట్టి పరీక్షల వివరాలు కీలకం. ఏయే ప్రాంతాల్లో ఎలివేటెడ్ మార్గాలు, సొరంగాలు, నిర్మించాలో దీన్ని బట్టే నిర్ణయిస్తారు.ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే.. ఉమ్మడి కర్నూలు వాసులు బెంగళూరుకు మరింత వేగంగా వెళ్లొచ్చు. కర్నూలు- బెంగళూరు మధ్య దూరం 427 కిలోమీటర్లు ఉంది. ప్రస్తుతం వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లాలంటే.. 5.30 గంటల సమయం పడుతోంది. బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే కర్నూలు నుంచి బెంగళూరు కంటోన్మెంట్ స్టేషన్‌కు.. గంట 20 నిమిషాల్లో చేరుకోవచ్చు.

# మామిడికాయ స్థానంలో అరటిపండు...

**అనంతపురం :** ఏపీలో అరటి రైతుల సమస్యలపై అధికార, విపక్షాల మధ్య విమర్శలు, ప్రతి విమర్శలు కొనసాగుతున్నాయి. ఏపీలో కిలో అరటి 50 పైసలు మాత్రమే పలుకుతోందంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ సోమవారం విమర్శలు గుప్పించారు. ఈ విషయంపై ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. అయితే వైఎస్ జగన్ ట్వీట్ మీద ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం స్పందించింది. వైఎస్ జగన్ అబద్ధాలు చెప్తున్నారని ఆరోపించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధరలు పెరుగుతాయని.. రైతులు అపోహలను నమ్మవద్దని సూచించింది.ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఎప్పుడు ఏ విషయం చర్చనీయాంశమవుతుందో చెప్పడం.. చాలా కష్టం. చిన్న అవకాశం దొరికినా అధికార పార్టీని ఇరుకున పెట్టాలని విపక్షం.. విపక్షానికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా ఎదురు దాడి చేయాలని అధికార పక్షం.. ఎప్పటికప్పుడు కొత్త లెక్కలు, ఎత్తులకు పైఎత్తులు వేస్తూ.. రాజకీయ చదరంగాన్ని రసవత్తరంగా మారుస్తుంటాయి . అయితే ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో అరటి కాయ లేదా అరటి పండు.. చాలా హాట్ టాపిక్‌గా మారింది. ఈ విషయం మీద విపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ.. అధికార కూటమి వాగ్బాణాలు, విమర్శలు, ప్రతివిమర్శలు సంధించుకుంటున్నాయి.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇటీవల సొంత జిల్లాలో పర్యటించారు. పులివెందుల వెళ్లిన వైఎస్ జగన్ అక్కడ అరటి తోటలను పరిశీలించారు. అరటి ధర పతనం గురించి రైతులతో చర్చించారు. తమ హయాంలో అరటికి మంచి గిట్టుబాటు ధర ఉండేదన్న వైఎస్ జగన్.. కూటమి పాలనలో అరటికే కాదు.. ఏ పంటకూ గిట్టుబాటు ధర లేకుండా పోయిందని ఆరోపించారు. రాష్ట్రంలో డిమాండ్ లేకపోతే ఇతర రాష్ట్రాలకు రైళ్లల్లో రవాణా చేయించిన ఘనత తమ పార్టీ సొంతమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు. కానీ ఇప్పటి సీఎం చంద్రబాబు అరటి రైతులను అసలు పట్టించుకోవడమే లేదని మండిపడ్డారు.ఇక సోమవారం రోజున అరటి రైతుల సమస్యపై ఓ ట్వీట్ చేశారు వైఎస్ జగన్..భారతదేశ ప్రజలరా.. ఒక్కసారి ఆంధ్రప్రదేశ్ వైపు చూడండి.. ఇక్కడ ఒక కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలు మాత్రమే! ఆంధ్రప్రదేశ్‌లో అరటి రైతులు పడుతున్న కష్టాలు ఇవి. అగ్గిపెట్టెకన్నా, బిస్కెట్ కన్నా చవకగా ఇక్కడ అరటి పండ్లు దొరుకుతున్నాయి. అరటి మాత్రమే కాదు ఉల్లి నుంచి టమోటాల వరకూ.. ఇలా ఏ పంటకూ ఏపీలో గిట్టుబాటు



ధర లేదంటూ వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ట్వీట్ చేశారు. రైతులు కష్టాలలో ఉంటే ఉచిత పంట బీమా, ఇన్‌పుట్ సబ్సిడీలు. పెట్టుబడి సాయం వంటివేవీ లేవని విమర్శించారు. తమ పాలనలో టన్ను అరటి రూ.25000 ఉండేదన్న జగన్.. ఇప్పుడా పరిస్థితి లేదంటూ విమర్శలు చేశారు.అయితే ఏపీలో కిలో అరటి పండ్లు కేవలం 50 పైసలు మాత్రమేనంటూ వైఎస్ జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పందించింది. కిలో అరటిపండ్లు కేవలం 50 పైసలకు మాత్రమే అంటూ వైఎస్ జగన్ చెప్పడం పూర్తిగా సత్యదూరమని ఏపీ ప్రభుత్వం ఫ్యాక్ట్ చెకింగ్ విభాగం తెలిపింది. అక్టోబర్ నెలలో ఈ సీజన్ ప్రారంభం కాగానే అరటి టన్ను రూ.12 వేల నుంచి రూ.14 వేల వరకూ అమ్ముడైందని.. నవంబరు నెల మొదటి వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు రూ.7 వేలు, బీ గ్రేడ్ రూ.4 వేలు, సీ గ్రేడ్ రూ.3వేలకు అమ్ముడైనట్లు తెలిపింది. నవంబర్ నెల నాలుగో వారంలో ఏ గ్రేడు అరటి పండ్లు టన్ను రూ.8 వేల నుంచి రూ.10 వేలకు పెరిగాయని.. బీ గ్రేడు రూ.6 వేల నుంచి రూ 8 వేలకు, సీ గ్రేడు రూ. 4 వేల నుంచి రూ.6 వేల వరకు అమ్ముడైనట్లు తెలిపింది.అనంతపురం, సత్యసాయి , కడప, నంద్యాల జిల్లాల్లో 34,000 హెక్టార్లలో అరటి పంట సాగవుతోందని తెలిపింది. కడప, అనంతపురం జిల్లాల నుంచి 700 మెట్రిక్ టన్నుల అరటిని ఉత్తర భారతదేశానికి తరలించి.. అక్కడ విక్రయించినట్లు తెలిపింది. గత వారం రోజులుగా అరటి మెట్రిక్ టన్నుకు రూ 2 వేల నుంచి రూ.4 వేలు పెరిగిందని.. అరటి రైతులకు రవాణా రాయితీ ఇవ్వాల్సిందిగా భారతీయ రైల్వేను కూడా కోరామని వెల్లడించింది. డిసెంబర్ రెండో వారం నుంచి అరటి ధర మరింత పెరిగే అవకాశం ఉందన్న ఏపీ ప్రభుత్వం.. రైతులను నిరాశకు గురిచేసేలా ప్రకటనలు చేయడం సరికాదని సూచించింది.

# కొడాలి నానిపై ఉపేక్ష ఎందుకు

**విజయవాడ :** వైసీపీ హయాంలో కొడాలి నాని వాయిస్ బలంగా వినిపించేది. అయితే అదేదో ఆయన నిర్వర్తించిన శాఖకు సంబంధించినది కాదు. ఈ రాష్ట్ర సమస్యలపై అంతకంటే కాదు. నందమూరి కుటుంబం పేరు చెప్పుకుంటూ నారా కుటుంబాన్ని టార్గెట్ చేయడం నానికి అలవాటైన విద్యగా మారిపోయింది. నాడు టిడిపి ప్రజా సమస్యలపై పోరాటం ప్రారంభిస్తే.. కొడాలి నాని మాత్రం నందమూరి కుటుంబానికి నారా కుటుంబం అన్యాయం చేసిందని.. ఎన్టీఆర్ ను వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారని చెబుతూ చివరకు.. జూనియర్ ఎన్టీఆర్కు అన్యాయం చేశారని ముగించేవారు కొడాలి నాని. అటువంటి కొడాలి నాని పై సగటు టిడిపి అభిమాని ఆగ్రహంగా ఉండేవారు. కూటమి అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలోనే కొడాలి నాని అరెస్టు ఉంటుందని భావించారు. కానీ అటువంటిదేమీ జరగలేదు. చంద్రబాబు కుటుంబమే టార్గెట్.. కొడాలి నాని నోటికి చంద్రబాబు కుటుంబమంతా బలి అయ్యేది. వాడు వీడు అంటూ చంద్రబాబు పై ప్రయోగించే భాష చెవులకు ఇబ్బందిగా ఉండేది. లోకేష్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిత్వ హననానికి పాల్పడేవారు. హద్దులు దాటి మాట్లాడేవారు. సగటు టిడిపి అభిమాని అయితే కొడాలి నాని పై ప్రతీకార వాంఛతో రగిలిపోయేవారు. చంద్రబాబు అరెస్టు సమయంలో మానవత్వం మరిచి చేసిన వ్యాఖ్యలను విన్నవారి రక్తం మరిగిపోయేది. అంతలా ఆ కుటుంబాన్ని టార్గెట్ చేసిన కొడాలి నాని తప్పకుండా మూల్యం చెల్లించుకోవాలని సగటు టిడిపి అభిమాని బలంగా కోరుకునేవారు. జగన్ కళ్ళలో ఆనందం కోసం కొడాలి నాని ఆ వ్యాఖ్యలు చేసేవారు. అయితే ఆనందం మాట పక్కన ఉంచితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యానికి, ఫలితాలకు కూడా కొడాలి నాని వంటి వారు ప్రధాన కారణం. గుడివాడ కొడాలి నాని అడ్డా.. దమ్ముంటే రండిరా అంటూ జగన్ ప్రోత్సాహంతో రెచ్చిపోయేవారు కొడాలి నాని. విపరీతమైన విజయగర్వంతో, అహంకారపూరిత మాటలతో ఐదేళ్లపాటు టిడిపి శ్రేణులను చుక్కలు చూపించారు. పద్ధతి లేని మాటలతో, బూతు వ్యాఖ్యలతో జగన్మోహన్ రెడ్డిని ఆకట్టుకున్నారు. టిడిపి శ్రేణులకు వ్యతిరేకంగా మారిపోయారు. 18 నెలల కిందట అధికారంలోకి వచ్చిన టిడిపి శ్రేణులు నాని అరెస్టును కోరుకున్నాయి కానీ అది జరగలేదు. వంశీని అరెస్టు చేసి.. వల్లభనేని వంశీ మోహన్ కు మించి కొడాలి నాని మాట్లాడేవారు. అయితే వంశీ మోహన్ ను అరెస్టు చేసి ఉంచినప్పుడు ఆయనపై సానుభూతి లభించలేదు. ఎందుకంటే ఆయన చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలు తెలుసుకున్నారు కూడా. అయితే ఇప్పటికీ కొడాలి నాని మాటలు విని.. చేతలు చూసిన టిడిపి శ్రేణులు కొడాలి నాని అరెస్టు ఎప్పుడు అని ఎదురు చూస్తున్నాయి. ఆయన విషయంలో ఎందుకు ఉపేక్షిస్తున్నట్టు అని అనుమానం ఒకటి కలుగుతోంది. అయితే గుడివాడ జంక్షన్ లో కొట్టుకొని తీసుకెళ్దాం అంటూ రెడ్ బుక్కును గుర్తుపెట్టుకొని మాట్లాడారు లోకేష్. కానీ అటువంటిదేమీ కనిపించకపోవడంతో కొడాలి నాని క్షమించేసారని నాయకత్వం పై టిడిపి శ్రేణులు అనుమానిస్తున్నాయి.

## అభివృద్ధిలో జనసేన శ్రేణులు భాగం కావాలి

-మొదటిపేజీ తరువాయి

పైలట్ ప్రాజెక్టుగా పిఠాపురంలో ఇప్పటికే ఐదుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశామని, దాని పనితీరును సమీక్షించి రాష్ట్రవ్యాప్తంగా ఈ విధానాన్ని అమలు చేస్తామని వివరించారు. పార్టీ కమిటీల నియామకంలో మహిళలకు తప్పనిసరిగా ప్రాధాన్యం ఇవ్వాలని పవన్ స్పష్టం చేశారు. ఐదుగురు సభ్యుల కమిటీలో కనీసం ఒకరు, గరిష్ఠంగా ఇద్దరు వీర మహిళలు ఉండాలని, 11 మంది సభ్యుల కమిటీలో ముగ్గురికి స్థానం కల్పించాలని నిర్ణయించారు. పార్టీలో అంతర్గత వివాదాల పరిష్కారం కోసం కేంద్ర కార్యాలయం పర్యవేక్షణలో 11 మంది సభ్యులతో 'కాన్ఫ్లిక్ట్ మేనేజ్‌మెంట్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే భర్తీ అయిన నామినేటెడ్ పదవుల వివరాలను సమీక్షించిన పవన్, మిగిలిన పదవుల భర్తీలో కూటమి ధర్మాన్ని పాటిస్తూనే, పార్టీ కోసం చిత్తశుద్ధితో పనిచేసిన వారికి గుర్తింపు ఇవ్వాలని సూచించారు.

## జగన్ హయాంలో భూ రికార్డులు తారుమారు ..

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. గత జగన్ ప్రభుత్వం పశువులకు దాణా కూడా ఇవ్వలేదు. వైసీపీ అక్రమాలను అరికట్టేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పవన్ కల్యాణ్‌లతో కూటమి కట్టి ఎన్నికలకు వెళ్లామని గుర్తుచేశారు. చరిత్రలో ఎప్పుడు లేనంతగా రికార్డు సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని చెప్పుకొచ్చారు. 90 శాతం సీట్లను తమకు ప్రజలు ఇచ్చారని గుర్తుచేశారు. మొదటగా రైతుల సమస్యలు పరిష్కరించాలని అనుకున్నామని దాని తర్వాత మిగతా సమస్యలపై దృష్టి సారించామని తెలిపారు. వ్యవసాయంలో ప్రభుత్వానికి ఆదాయం వస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

**వ్యవసాయం ద్వారా ఆరు శాతం ఆదాయం..**

'వ్యవసాయం ద్వారా రాష్ట్రానికి ఆరు శాతం ఆదాయం వస్తుంది. వ్యవసాయంలో ఖర్చులెక్కువ ఆదాయం తక్కువ. వ్యవసాయమే మన బలం.. ఈరంగంలో అనేక సమస్యలు వస్తున్నాయి. వ్యవసాయంలో జూదం వద్దు. సమస్యలు అన్ని ఒకేసారి పరిష్కారం అయిపోతాయని భావించి ముందుకు వెళ్తే, నష్టపోయే పరిస్థితి వస్తుంది. రైతుల్లో కూడా మార్పు రావాలి. మేము రూపాయి ఇస్తే, మీరు రుపాయి ఖర్చుపెట్టాలి. చదువుకునే పిల్లలు కూడా వ్యవసాయం అంటే పొలాల నుంచే నేర్చుకోవాలి. ప్రస్తుతం వ్యవసాయ పనులు చేయడానికి ప్రజలు ముందుకు రావడం లేదు.. అందుకే యాంత్రికరణ జరగాలి. మీరు పండించే పంట విలువ ఇక్కడ పరిస్థితిపై ఆధారపడి ఉండదు. ఇతర దేశాలు, ఇతర ప్రాంతాల్లో జరిగే పరిణామాలపై ఆధారపడి ఉంటాయి. రైతులకు గిట్టుబాటు ధర రావాలి.. ఆదాయం పెరగాలి. ఇప్పుడు ఉభయ గోదావరి జిల్లాల వాసులతో పాటు రాయలసీమ వాసులకు డయాబెటిస్ వస్తోంది. రాష్ట్రాన్ని ఒక మోడల్ స్టేట్‌గా మారుస్తాం. విశాఖపట్నం సమ్మిట్‌లో ఎప్పుడూ రానంత పెట్టుబడులు వచ్చాయి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు..

**నదులను అనుసంధానం చేస్తాం..**

'జఠిలమైన వ్యవసాయ సమస్య పరిష్కరించడానికి ఐదు సూత్రాలు అమలు చేస్తున్నాం. ఇందులో భాగంగానే నీటి భద్రత కల్పించాలని భావించాం. గంగా, కావేరి నదులను అనుసంధానం చేయాలని అప్పుడే నిర్ణయించాం. ఇప్పట్లో సాధ్యం కాదని, కనీసం మన రాష్ట్రంలో నదులను అనుసంధానం చేయాలని నిర్ణయించాం. గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు ఎట్టి పరిస్థితుల్లోనైనా తరలిస్తాం. భూమిని జలాశయంగా చేసి, భూగర్భ జలాలు పెంచితే నీటి సమస్య ఉండదు. నేను చాలా సమస్యలు పరిష్కరించగలను. రైతుల సమస్యలు పరిష్కరించడానికి కొంత సమయం పడుతుంది. గతంలో రాష్ట్రాన్ని అస్తవ్యస్థం చేశారు. కరెంటు చార్జీలను పెంచబోం. గోదావరి, కృష్ణా నదులను అనుసంధానం చేస్తున్నాం. పెన్నా నది వరకు తీసుకువెళ్తాం. ప్రతీ ఎకరానికి నీరు అందేలా చేస్తాం. ఏపీలో తాగడానికి, వ్యవసాయానికి, పారిశ్రామికరంగానికి నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటాం' అని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.

## ఏపీలో ఎన్నికల హడావుడి.. షెడ్యూల్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

వెంకట్రామిరెడ్డి ప్యానెల్ పదవీ కాలం ముగియనుంది. ఈ క్రమంలో ఎన్నికలను ఈ నెల(డిసెంబరు) 23వ తేదీన నిర్వహించాలని అప్సా కార్యవర్గం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను అప్సా కార్యవర్గం ప్రకటించింది. తొమ్మిది కేటగిరీలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సచివాలయం, అసెంబ్లీతో కలిపి 1200 మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు.

ఎన్నికలు జరిగే తొమ్మిది కేటగిరీలు ఇవే..

1) అధ్యక్షుడు
2) ఉపాధ్యక్షుడు
3) ఉపాధ్యక్షుడు (మహిళలు)
4) ప్రధాన కార్యదర్శి
5) అదనపు కార్యదర్శి
6) జాయింట్ సెక్రటరీ (సంస్థలు)
%7) జాయింట్ సెక్రటరీ (క్రీడలు)
8) జాయింట్ సెక్రటరీ (మహిళ)
9) కోశాధికారి పదవులకు ఎన్నికలు జరగనున్నాయి.

ఎన్నికల షెడ్యూల్..

డిసెంబరు 11వ తేదీ జనరల్ బాడీ సమావేశం.
12వ తేదీ నోటిఫికేషన్ విడుదల.
15, 16వ తేదీల్లో నామినేషన్ల స్వీకరణ.
17వ తేదీ నామినేషన్ల స్క్రూటనీ, సాయంత్రం 5 గంటల వరకు ఉపసంహరణ.
23వ తేదీ ఏపీ సచివాలయ ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నికలు.
అదే రోజు కౌంటింగ్ , గెలుపొందిన అభ్యర్థులను ప్రకటించనున్నారు.

## అమరావతి అభివృద్ధికి మరో అడుగు..

-మొదటిపేజీ తరువాయి

కృతికా శుక్లా హజరయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. అధికారులకు మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మాట్లాడారు మంత్రి నారాయణ.

రెండో విడత భూ సమీకరణపై ఎమ్మెల్యేలు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని పేర్కొన్నారు. రాజధానిలో స్మార్ట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తుండటంతో భూముల విలువ పెరుగుతుందని చెప్పుకొచ్చారు. స్పోర్ట్స్ సిటీ, అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కోసం ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. భూ సమీకరణపై ఎమ్మెల్యేలు శ్రావణ్, ప్రవీణ్ రైతులతో మాట్లాడుతున్నారని గుర్తుచేశారు. భూ సమీకరణ కోసం రైతులు గ్రామసభల్లో సమ్మతి తెలిపారని పేర్కొన్నారు మంత్రి నారాయణ. రెండోవిడత భూసేకరణ కోసం గ్రామాల్లో ప్రత్యేక కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ తర్వాత రెండో విడత భూ సేకరణ ప్రారంభమవుతోందని తెలిపారు. భూ సమీకరణలో అనుభవం ఉన్న అధికారులను నియమించాలని కలెక్టర్లను ఆదేశించామని అన్నారు. జరీబు భూములు, గ్రామ కంఠాల సమస్యలపై జిల్లా కలెక్టర్లు దృష్టి సారించారని చెప్పుకొచ్చారు. కొంతమందికి వాస్తు ప్రకారం ప్లాట్స్ రాలేదనే ఆరోపణలు ఉన్నాయని.. రైతుల అపోహలు తొలగించటం కోసమే త్రిసభ్య కమిటీ పనిచేస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## స్థానిక కల్చర్ కనిపించేలా రైల్వే స్టేషన్ నిర్మాణాలు

**ఏలూరు :** ఏలూరు రైల్వే స్టేషన్. పూర్తిగా ట్రెడిషనల్ లుక్ లో ఏలూరు కి దగ్గర్లోని ద్వారకా తిరుమల ఆలయ గోపురాన్ని తలపించేలా రైల్వే స్టేషన్ ను నిర్మిస్తున్నారు. "అమృత్ భారత్ స్టేషన్ " స్కీమ్ క్రింద దేశం లోని చాలా రైల్వే స్టేషన్ లను డెవలప్ చేస్తోంది కేంద్రం. ఒకప్పుడు రైల్వే స్టేషన్ అంటే గుర్తు వచ్చే పాడుబడిన భవనాలు, అపరిశుభ్రం గా ఉండే పరిసరాల స్థానం లో కోట్లు ఖర్చు పెట్టి పూర్తిగా న్యూ లుక్ ఇస్తుంది రైల్వే శాఖ. ఇప్పటికే కొన్ని స్టేషన్ లు రెడీ అయ్యాయి. మరికొన్ని స్టేషన్ ల ఆధునీకరణ పనులు వేగంగా జరుగుతున్నాయి.అయితే ఈ నిర్మాణాల సమయం లో లోకల్ కల్చర్ కు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆమధ్య పూర్తిగా డెవలప్ చేసిన సూళ్లూరు పేట రైల్వే స్టేషన్ కు దగ్గర్లోని చెంగాలమ్మ గుడి ని తలపించే ఎలివేషన్ ఇచ్చారు. ఇప్పుడు ఏలూరు స్టేషన్ కు ద్వారకా తిరుమల టెంపుల్ లుక్ ఇస్తున్నారు.ద్వారకా తిరుమల (చిన తిరుపతి ) కి వెళ్లాలంటే ఏలూరు స్టేషన్ లోనే దిగాలిఏలూరు కి దగ్గర్లోనే ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రం చిన్న తిరుపతి (ద్వారకా తిరుమల ) కి వెళ్లాలంటే ఎక్స్ ప్రెస్ ట్రైన్స్ ఆగేది ఏలూరు స్టేషన్ లోనే. 20 కిమీ దూరం లో ఉన్న భీమడోలు స్టేషన్ లో అన్ని రైళ్ళూ ఆగవు. అందుకే ద్వారకా

# రైతులు దేశానికి వెన్నుముక

- ఎన్డీయే ప్రభుత్వంలో రైతులకు అత్యధిక ప్రాధాన్యత
- రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది
- కేంద్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన హెూం మంత్రి అనిత




**అంకుశం ప్రతినిధి విశాఖపట్నం,డిసెబర్ 3:-** రైతన్న మీకోసం- రైతు వారోత్సవాలలో భాగంగా హెూం మంత్రి వంగలపూడి అనిత బుధవారం యస్ రాయవరం మండలంలోని గుడివాడ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో డ్రాగన్ ఫ్రూట్ వ్యవసాయ క్షేత్రాన్ని ఆమె పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖీ సమావేశంలో పాల్గొని వారి సమస్యలు, అవసరాలు, సాగు పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని విస్తరించే దిశగా అధికారులతో మంత్రి అనిత చర్చించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాల్స్‌ను పరిశీలించి వాటి గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు, అధికారులు హెూం మంత్రిని ఘనంగా సన్మానించారు. హెూం మంత్రి అనిత మాట్లాడుతూ రైతులు దేశానికి వెన్నుముకని పేర్కొన్నారు. రైతులకు నేను ఉన్నాను అనే భరోసా ఇవ్వాలి అని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం రైతులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లో రైతుల ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తున్నామని వెల్లడించారు. రైతులు సేంద్రీయ వ్యవసాయంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాబోయే ఏడాదిలో కనీసం 50 శాతం సేంద్రీయ వ్యవసాయం అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. తమలపాకుల రైతులకు అధికంగా నష్టపరిహారం అందజేశామని గుర్తు చేశారు. తరువాత బంగారమ్మపాలెం గ్రామానికి చెందిన మదర్ థెరిస్సా మహిళా సహకార సంఘ సభ్యులకు రూ. 2,54,000 చెక్కును హెూం మంత్రి అనిత అందజేశారు.

# రైతుల బాగుకోరే ప్రభుత్వం మాది

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి
-'రైతన్నా మీ కోసం' రైతన్నల నుంచి విశేష స్పందన
- రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం చంద్రబాబు
- 46.85 లక్షల మందికిపైగా రైతులకు రూ.6,310 కోట్లు
-అన్నదాత సుఖీభవ నిధులు అందజేశాం
- డ్రిప్ ఇరిగేషన్ ద్వారా 90 శాతం సబ్సిడీతో రైతులకు 1,654 కోట్ల లబ్ధి కలిగిందన్నారు.
- నాణ్యమైన విత్తనాలు, ఎరువులిచ్చాం
- బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత




**అంకుశం ప్రతినిధిపెనుకొండ /శ్రీసత్యసాయి : డిసెంబర్ 3**

రైతులు బాగుకోరే ప్రభుత్వం తమదని, లాభసాటి వ్యవసాయం కోసం నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. అన్నదాత మేలు కోరే వ్యక్తి సీఎం చంద్రబాబు అని, రైతుల పేరుతో పార్టీ పెట్టుకుని వారిని అన్నివిధాలా వేధించిన ఘనుడు జగన్ అని మండిపడ్డారు. మండలంలోని రాంపురం గ్రామంలో రైతన్నా మీకోసం ముగింపు కార్యక్రమం సందర్భంగా బుధవారం నిర్వహించిన వర్క్ షాపులో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రైతులకు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. వారి బాగుకోరుకునే ప్రభుత్వం తమదన్నారు. వ్యవసాయాన్ని లాభసాటి మార్చలన్న లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు రైతన్నా మీకోసం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, వ్యవసాయాధికారులు రైతుల ఇళ్లకు వెళ్లి ఏయే పంటలు వేయాలి... ఏ పంట వేస్తే అధిక దిగుబడులతో పాటు ధరలు లభిస్తాయి... ఏ ఎరువులు వాడాలి...? అనే అంశాలపై వివరించారన్నారు. రైతన్నా మీకోసం కార్యక్రమ నిర్వహణపై అన్నదాతల్లోనూ సంతృప్తి వ్యక్తమవుతోందన్నారు. అధికారులు సూచనల మేరకు పంట మార్పిడి చేస్తామని రైతులు చెబుతున్నారన్నారు. రాష్ట్రంలో సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలు, పారిశ్రామికాభివృద్ధితో పాటు వ్యవసాయానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నామన్నారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారన్నారు. వ్యవసాయంలో సాంకేతికతకు పెద్దపీట వేస్తూ పెట్టుబడులు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు.

**ప్రకృతి సేద్యంతో ఆరోగ్యం, రాబడి**

అధికారులు సూచించిన పంటలు వేయడం ద్వారా లాభాలు ఆర్జించొచ్చునని మంత్రి సవిత సూచించారు. ప్రస్తుతం చిరు ధాన్యల ఆహారాన్ని ప్రజలు ఎక్కువగా తీసుకుంటున్నారని, రైతులు ఆ పంటలు సాగు చేయాలని సూచించారు. అధికారుల సూచనల మేరకు ఎరువుల వినియోగించాలని రైతులకు సూచించారు. సేంద్రీయ ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయంతో రాబడి రావడంతో పాటు ఆరోగ్యం కూడా కలుగుతోందన్నారు. పెనుకొండలోని చెరువులకు ఫీడర్ చానల్ ద్వారా త్వరలో నీరందిస్తామని మంత్రి సవిత తెలిపారు.

**తక్కువ కాలంలో ఎక్కువ మేలు**

సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తక్కువ కాలంలోనే రైతులకు ఎక్కువ మేలు చేశామని మంత్రి సవిత వెల్లడించారు. అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా 46.85 లక్షల మందికిపైగా రైతులకు రూ.6,310 కోట్లు అందజేశామన్నారు. 90 శాతం సబ్సిడీతో రైతులకు 1,654 కోట్లు లబ్ధి కలిగిందన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందజేశామన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలన్న ఆలోచనను కూటమి ప్రభుత్వం అడ్డుకుందన్నారు. రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తి సీఎం చంద్రబాబు అని, వ్యవసాయాన్ని లాభసాటి మార్చాలని నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు.

**రైతులకు జగన్ ద్రోహం**

అనంతరం ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడుతూ, రైతుల పేరుతో పార్టీ పెట్టుకున్న జగన్...అన్నదాతలను అన్ని విధాలా వేధించారని ఆరోపించారు. అయిదేళ్ల అసమర్థ పాలనలో డ్రిప్ ఇరిగేషన్ ను నాశనం చేశారన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించి, రైతులపై ఆర్థిక భారం మోపాలని చూశాడన్నారు. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కూడా అందజేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో సగర కార్పొరేషన్ చైర్మన్ రంగేపల్లి రమణ, కూటమి నాయకులు పులివెందుల పార్థసారథి రెడ్డి, యాదవ్, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు కేశవయ్య, శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతులు పిలిస్తే ప్రతి అధికారి కథలాలి





- గత ఐదేళ్లు రైతులు చాలా నష్టపోయారు.. ఇప్పుడు అలాంటి పరిస్థితి రాకూడదు
- రైతన్నా-మీ కోసం వర్క్ షాప్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- చీనీ పంట తెగుళ్లపై అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించాలన్న సునీత
- రైతుల కోసం వచ్చే ఖరీఫ్, రబీ సీజన్ల ప్రణాళిక ఉంటుందన్న ఎమ్మెల్యే

**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 3:** రైతులు పిలిస్తే పలికే విధంగా వ్యవసాయశాఖ అధికారులు అందుబాటులో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఆత్మకూరు మండలం సనప గ్రామంలో ఆమె రైతన్నా-మీకోసం వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు. గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద వర్క్ షాప్ నిర్వహించారు. రైతులకు ప్రభుత్వం గత ఏడాదిన్నరగా అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఇప్పటి వరకు ఎంత సాయం అందిదన్నది వివరించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు పంచ సూత్రాలపై అధికారులు, శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ మీ ప్రాంతంలో రైతు పంటల సాగు సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. ఏ పంట వస్తే ఎంత లాభం వచ్చింది.. నష్టం జరిగితే ఎంత మేర ఉంది.. ఇలాంటి అనేక అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. రైతుల చెప్పే అంశాలను బట్టి వచ్చే ఖరీఫ్, రబీ సీజన్లకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తారన్నారు. వచ్చే ఐదేళ్లలో రైతు రాజుగా ఉండాలని.. ఎక్కడా నష్టపోకుండా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే లక్ష్యమన్నారు. చీనీ పంటకు తెగుళ్లు వచ్చి.. తొలిగించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ఏదైనా వైరస్ ప్రారంభ సమయంలోనే అధికారులు, శాస్త్రవేత్తలు తగిన సూచనలు చేస్తే ఇలా నష్టం జరిగే అవకాశం ఉండదన్నారు. గత ఏడాది టమోట పంట ఎక్కువ మంది రైతులు సాగు చేయడం వలన గిట్టుబాటు ధరలు దక్కక నష్టపోయారన్నారు. ఇప్పుడు పంట ఎక్కువగా ఉండటం వలన ధరలు పలుకుతున్నాయన్నారు. ఈసారి అరటికి కూడా ధరలు లేకపోవడం బాధాకరమని.. రైతులు పంటలు సాగు చేసే ముందే ఒక ప్రణాళిక ఉండాలన్నారు. అధికారులు కూడా గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఒక పంట సాగు చేస్తే.. దిగుబడి సమయానికి ధరలు ఎలా ఉండొచ్చన్నది కూడా రైతులకు తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి విధానం లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఇప్పుడు అధికారుల వైపు నుంచి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. రైతులు తమ ఆలోచనలు పంచుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు...

## పశ్చిమబెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ.. బీజేపీ ఎంపీలకు ప్రధాని కీలక సూచనలు

వచ్చే ఏడాది పశ్చిమబెంగాల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ ఓటరు జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. దాంతో ఎస్ఐఆర్ నిర్వహణపై బెంగాల్‌కు చెందిన బీజేపీ ఎంపీలకు ప్రధాని నరేంద్రమోదీ కీలక సూచనలు చేశారు. ఆ ప్రక్రియ సరళంగా, పారదర్శకంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. అర్హత ఉన్న ఓటర్లను చేర్చడం, అర్హతలేని వారిని తొలగించడమే ఎస్ఐఆర్ ఉద్దేశమని, ఇదే సందేశం క్షేత్రస్థాయికి చేరేలా చూసుకోవాలని ఎంపీలను ప్రధాని ఆదేశించారు. ఈ మేరకు ప్రధాని మోదీ సన్నిహితవర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు ప్రచురితమయ్యాయి. అదేవిధంగా 2026లో జరిగే అసెంబ్లీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సంసిద్ధంగా ఉండాలని ఎంపీలకు మోదీ సూచించారు. తృణమూల్ కాంగ్రెస్, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్లను ప్రస్తావించకుండానే విపక్షాల ట్రాప్‌లో పడవద్దని ఎంపీలను హెచ్చరించారు. అదేవిధంగా ఆ రాష్ట్రంలో బీజేపీ ఎదిగిన తీరును ప్రస్తావించారు. 2011లో అసెంబ్లీలో ముగ్గురు ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారని, 2021లో ఆ సంఖ్య 65కు చేరిందని చెప్పారు. స్థానిక అంశాలపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని ఎంపీలను కోరారు. కాగా కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తోన్న ఎస్ఐఆర్‌ను విపక్షాలు తొలి నుంచి వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మోదీ స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఆంధ్రప్రదేశ్ నుంచి 116 కిసాన్ రైళ్లతో 34 వేల టన్నుల పండ్లు, కూరగాయల రవాణా

- కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడి
- కిసాన్ రైళ్ల సేవలపై ప్రశ్నించిన ఎంపీలు కేశినేని శివనాథ్, లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు



**అంకుశం ప్రతినిధి అమరావతి డిసెంబర్ 3:** దేశ వ్యాప్తంగా రైతులకు మెరుగైన లాజిస్టిక్ సదుపాయాలు అందించటంలో కిసాన్ రైళ్లు కిసాన్ రైళ్లు కీలకపాత్ర పోషిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్ కి సంబంధించి కూరగాయలు, పండ్లు, ఇతర త్వరగా పాడైపోయే వస్తువుల రవాణాకు అనువైన సంభావ్య సర్క్యూట్‌లను గుర్తించేందుకు సంప్రదింపులు కొనసాగుతున్నాయని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ వెల్లడించారు. లోక్ సభలో బుధవారం ఎంపీలు కేశినేని శివనాథ్, లావు శ్రీ కృష్ణ దేవరాయలు, దగ్గుమళ్ల ప్రసాదరావు కిసాన్ రైళ్ల సేవలపై కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ ను ప్రశ్నించగా, కేంద్ర రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. కిసాన్ రైళ్ల రవాణా మార్గాలు- వ్యవసాయం, రైతు సంక్షేమం, పశుసంవర్ధక, మత్స్య శాఖలు, స్థానిక సంస్థలు, మండీలు మొదలైన విభాగాల అవసరాలు, డిమాండ్ల ఆధారంగా ప్రణాళిక చేయబడుతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ప్రత్యేక రూట్ల జాబితా వెల్లడించనప్పటికీ, డిమాండ్ ఉన్న ప్రాంతాల వైపు కిసాన్ రైళ్లు సౌకర్యవంతంగా నడిపే విధంగా ప్రణాళికలు ఉంటాయని మంత్రి తెలిపారు. కిసాన్ రైల్ సేవలు ఆపరేషనల్ ఫీజిబిలిటీ, డిమాండ్ ఆధారంగా ప్రణాళిక చేయబడతాయి కాబట్టి ప్రత్యేక డి.పి.ఆర్ (Detailed Project Report) అవసరం లేకుండానే సేవలు అమలు చేసే విధానాన్ని రైల్వే మంత్రిత్వ శాఖ అనుసరిస్తోందని తెలియజేశారు. . అందువల్ల, కిసాన్ రైళ్ల కోసం ప్రత్యేక డి.పి.ఆర్ తయారీ చేయబడలేదని కేంద్ర మంత్రి అశ్విన్ వైష్ణవ్ స్పష్టం చేశారు. 2020 ఆగస్టు 7 నుంచి దేశవ్యాప్తంగా 2,364 కిసాన్ రైలు సేవలు నిర్వహించబడ్డాయని, ఈ సేవల ద్వారా 7.9 లక్షల టన్నుల త్వరగా పాడైపోయే వస్తువులను రవాణా చేసి, రూ.318.68 కోట్లు ఆదాయం వచ్చిందని, ఆంధ్రప్రదేశ్ నుంచి అస్సాం, బీహార్, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ, త్రిపుర వైపుకు 116 కిసాన్ రైలు సేవలు నడిపి, 34,196 టన్నుల అరటిపండ్లు, మామిడి, ఉల్లిపాయలు తదితర వస్తువులను రవాణా చేశారని వెల్లడించారు. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌ను విస్తరించడంలో, రైతులకు మెరుగైన లాజిస్టిక్ సదుపాయాలను అందించడంలో కిసాన్ రైళ్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర రైల్వే మంత్రి వైష్ణవ్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు మాంటిస్సోరి ఎలీట్ విద్యార్థి



**రాప్తాడు అంకుశం న్యూస్ డిసెంబర్ 3 :**ఈనెల 5, 6 తేదీలలో కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు రాప్తాడు మండలం గొల్లపల్లి మాంటిస్సోరి ఎలీట్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న యన్.నాగనిథీష్ ఎంపికయ్యాడు. కాగా మండలంలోని యల్.ఆర్.జీ స్కూల్లో ఈ నెల 1 వ తారీఖు జరిగిన సూపర్ సీనియర్ హ్యాండ్ బాల్ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో నాగనిథీష్ ను, కోచ్ మంజును పాఠశాల ఎం.డి కృష్ణ భరత్, కరస్పాడెంట్ కృష్ణ సమీర, ప్రిన్సిపల్ ప్రతాప్ రెడ్డి, అభినందించారు.

## కొత్త ఫోన్‌లలో 'సంచార్ సాథీ' తప్పనిసరేం కాదు

కొత్తగా తయారయ్యే మొబైల్ ఫోన్లలో 'సంచార్ సాథీ యాప్‌ను ముందుగానే ఇన్‌స్టాల్ చేయడం తప్పనిసరేం కాదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. యాప్‌ను తప్పనిసరి చేస్తూ గతంలో జారీచేసిన ఆదేశాలను ఉపసంహరించుకుంటున్నట్లు బుధవారం భారత టెలికామ్ విభాగం ప్రకటించింది. సైబర్ నేరాల నుంచి రక్షణ కోసం కొత్తగా వచ్చే మొబైల్ ఫోన్లలో సంచార్ సాథీ యాప్‌ను తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆదేశాలు జారీచేసింది. ఇది ప్రజల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే చర్య అని విపక్షాలు ఆందోళన వ్యక్తంచేశాయి. ఎవరితో సంప్రదించకుండా నియంతృత్వంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ప్రభుత్వ ఆదేశాల తర్వాత స్వచ్ఛందంగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న వారి సంఖ్య పదింతలు పెరిగిందని, తమ లక్ష్యం కూడా ఇదేనని కేంద్రం తాజా ప్రకటనలో పేర్కొన్నది. సంచార్ సాథీ యాప్ యూజర్లు వేగంగా పెరుగుతున్నారని, తప్పనిసరి చేయడం వెనుక ఉద్దేశం కూడా ఇదేనని తెలిపింది. యాప్ తప్పనిసరి అని ఆదేశాలు ఇవ్వడం ద్వారా దీని గురించి తెలియని వాళ్లకు అవగాహన కల్పించాలి భావించామని వెల్లడించారు. గడిచిన ఒక్కరోజులో ఆరు లక్షల మంది యాప్‌లో రిజిస్టర్ చేసుకున్నారని, ఇది దాదాపు పదింతల పెరుగుదల అని కేంద్రం తెలిపింది. సంచార్ సాథీకి ఆదరణ పెరిగిన నేపథ్యంలో ముందస్తు ఇన్‌స్టలేషన్‌ను తప్పనిసరి చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నిర్ణయించిందని టెలికామ్ విభాగం తన ప్రకటనలో పేర్కొన్నది.

## వలసలపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆ దేశాలే నష్టపోతాయి

పశ్చిమ దేశాలలోని వలస వ్యతిరేక విధానాలపై విదేశాంగ శాఖ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, అమెరికా, ఐరోపా దేశాల్లో వలసలపై ఆంక్షలను తప్పుబట్టారు. వలసలు, నైపుణ్యం కలిగిన ఉద్యోగులపై మితిమీరిన ఆంక్షలు విధిస్తే ఆయా దేశాల సొంత ప్రయోజనాలే దెబ్బతినే అవకాశం ఉందని, వారే నష్టపోతారని హెచ్చరించారు. చాలా సందర్భాల్లో వారే ఈ సమస్యను సృష్టించారని, కాబట్టి స్వయంగా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతిభా ప్రవాహానికి అడ్డంకులు ఏర్పరచడం సరికాదని అభిప్రాయపడ్డారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల రాకపోకలకు, ఆయా దేశాల్లోని సంక్షోభానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. వలసలకు సంబంధించి అమెరికా, ఐరోపా దేశాల్లో ఏమైనా ఆందోళనలు ఉంటే అవి ఆ దేశాలు అమలు చేసిన దీర్ఘకాలిక విధానాల ఫలితమే అన్నారు. గత రెండు దశాబ్దాలలో ఉద్దేశపూర్వకంగా, అన్నీ తెలిసే తమ వ్యాపారాలను వ్యూహాత్మకంగా విదేశాలకు విస్తరించాయని ఆయన పేర్కొన్నారు. కాబట్టి ఈ సమస్యకు స్వయంగా వారే పరిష్కార మార్గాలు చూపించాలని అన్నారు. నైపుణ్యం కలిగిన ఉద్యోగుల ప్రవాహం ఇరు దేశాలకు ప్రయోజనమని వారు గుర్తించాలని ఆయన అన్నారు. ప్రపంచం ఆధునాతన తయారీ రంగం వైపు మళ్లుతున్న కొద్దీ, నైపుణ్యం కలిగిన ప్రతిభ అవసరం పెరుగుతుందని అన్నారు. ఏ దేశం కూడా స్వయంగా సరిపడా సంఖ్యలో నిపుణులను వేగంగా తయారు చేయలేదని అన్నారు.

## కోటి రూపాయల నంబర్ ప్లేట్ కథ కంచికి

హర్యానాలో ఓ ఫ్యాన్సీ నంబర్ ప్లేట్‌ను రికార్డు స్థాయిలో రూ.1.17 కోట్లకు వేలంలో గెలుచుకుని, ఆ తర్వాత డబ్బు చెల్లించడంలో విఫలమైన వ్యక్తిపై అక్కడి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. బిడ్డర్ ఆస్తులు, ఆదాయంపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని రవాణా శాఖను ఆదేశించినట్లు మంత్రి అనిల్ విజ్ తెలిపారు. వివరాల్లోకి వెళితే... నవంబర్ 26న '%ఎ=88దీ%8888' అనే నంబర్ ప్లేట్‌కు ఆన్‌లైన్‌లో వేలం జరిగింది. రూ.50,000 కనీస ధరతో ప్రారంభమైన ఈ వేలంలో రోములస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అయిన సుధీర్ కుమార్ అత్యధికంగా రూ.1.17 కోట్లకు బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు. అయితే, ఈ నెల 1వ తేదీతో డబ్బు చెల్లించేందుకు గడువు ముగిసినా ఆయన స్పందించలేదు. కేవలం రూ.11,000 సెక్యూరిటీ డిపాజిట్‌ను వదులుకున్నారు. ఈ వ్యవహారంపై హర్యానా రవాణా శాఖ మంత్రి అనిల్ విజ్ తీవ్రంగా స్పందించారు. "వేలంలో పాల్గొనడం ఓ హాబీ కాదు, అదొక బాధ్యత. ఆర్థిక స్థోమత లేకుండా వేలంలో ధరలను పెంచే వారిని నిరోధించడానికే ఈ చర్యలు తీసుకుంటున్నాం.

# ప్రతి నీటి బొట్టు విలువైనదే.

- డ్రిప్ ఇరిగేషన్ ద్వారా పంటలు సాగు చేసుకోండి
- జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం.
- ప్రతి ఎకరాకు నీరు అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు అడుగులు
- పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, డిసెంబరు 03:** రైతన్నల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతన్నలకు అన్ని విధాల ప్రభుత్వం చేయూతను అందిస్తోందని జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి నియోజవర్గంలోని నల్లమాడ మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో.. బుధవారం ప్రభుత్వం నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ... వ్యవసాయాన్ని పండుగ చేయాలనే ఉద్దేశంతో ఈ ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని చేపట్టి పంచ సూత్రాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులు నీటిని పొదుపుగా వాడుకొని బంగారు పంటలు పండించుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రభుత్వం రాయితీతో అందించే డ్రిప్పు స్ప్రింకర్లు తో బిందు సేద్యాన్ని అలవాటు చేసుకుని సేంద్రీయ పద్ధతుల్లో కాలానికి తగిన డిమాండు ఉన్న పంటలు సాగు చేసుకోవాలని కోరారు. రైతు ఆదాయాన్ని రెట్టింపు చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తూ సుపరిపాలన సాగిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో సత్యసాయి జిల్లాలో పీఎం ధన ధ్యాన కృషి యోజన పథకాన్ని తీసుకొచ్చి ఆధునిక సాంకేతిక పద్ధతుల్లో పంట సాగు రైతులకు మేలైన దిగుబడులు సాధించే విధంగా శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న నూతన సాంకేతిక విధానాన్ని అలవాటు చేసుకోవాలని అధిక పంట దిగుబడి సాధించేలా రైతులు ముందుకు రావాలని కోరారు. 2029 నాటికి రాష్ట్రంలో 15% జిడిపి అభివృద్ధి సాధించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పంగా పెట్టుకున్నారని అందుకు తగిన విధంగా నీటి యాజమాన్య పద్ధతులు నీటి కుంటలు చెరువులు రిపేరి ,చెక్ డాములు నిర్మాణ చేపట్టుకోవాలని సూచించారు. సత్య సాయి జిల్లాలో రైతులు చిక్కుడు మల్బరీ బొప్పాయి పూల సాగు కాయగూరల పెంపకం ఎక్కువగా చేపట్టాలని కోరారు. అంతేకాకుండా పంటల్లో అంతర్ పంటలు కూరగాయల సాగు డ్రిప్ ఇరిగేషన్ ద్వారా అధిక ఆదా యాన్ని పొందవచ్చని తెలిపారు.

సమావేశంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ... వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి ఏటా 20,000 మంజూరులో భాగంగా ఇప్పటికే రెండు విడుదలగా 46 లక్షల 85 వేల మంది రైతులకు 6,310 కోట్లు వారి ఖాతాల్లో జమ అయిందని తెలిపారు. సత్య సాయి జిల్లాలో 2 లక్షల 65 వేల మంది రైతులకు రూ.178.76 కోట్లు రైతు ఖాతాలో జమ చేయడం జరిగింది అన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 44,348 రైతులకు రూ.62.87 కోట్లు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. నల్లమాడ మండలంలోనే 16652 మంది రైతులకు రూ.11కోట్ల 66 లక్షలు రైతు ఖాతాలకు ప్రభుత్వం జమ చేసినట్లు వెల్లడించారు. మనది వ్యవసాయాధారిత దేశమని సుమారు 60 శాతం మంది రైతులు వీటిపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు రైతుల సంక్షేమం కోసం అన్నదాత సుఖీభవ వంటి గొప్ప పథకాన్ని తీసుకొచ్చారని కొనియాడారు. ప్రభుత్వం నుముఖ్యంగా రైతులు సీజనకు తగ్గట్టుగా పంటల సాగు చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. అధిక లాభాలు వస్తున్న మల్బరీ పూల సాగు పండ్ల తోటలు వాణిజ్య పంటలు సాగు చేసుకోవాలని రైతాంగాన్ని కోరారు. నల్లమాడ మండలం చెరువు వాండ్లపల్లికి చెందిన మహిళా రైతు వనజ ఎకరా మల్బరీ సాగు ద్వారా 23 రోజుల్లో లక్ష 40వేలు ఆదాయాన్ని పొంది ఇందులో రూ. 20వేలు ఖర్చులకు పోను మిగతా రూ.1,20,000 ఆదాయాన్ని సాధించినట్లు ఈ సందర్భంగా మహిళా రైతు ఈ సమావేశంలో చెప్పిన విషయాన్ని మిగతా రైతులు ఆచరించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. రైతులు ఒకే పంటను సాగుచేసి నష్టపోద్దని డిమాండ్ ఆధారిత పంటలను సాగు చేసి చీడలు రాకుండా ఇందులో పంట దిగుబడి లో వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారుల సూచనలను పాటించాలని కోరారు. అదేవిధంగా ప్రతి రైతు ఈక్రాప్ తప్పనిసరిగా చేసుకోవాలని పంట నష్టపోతే భీమా పరిహారం పొందే అవకాశం ఉందన్నారు. అనంతరం కార్యక్రమంలో రైతుల సమస్యల పై అద్భుతంగా మాట్లాడిన దొన్నికోటకు చెందిన రైతు కేశవరెడ్డి , మహిళ రైతు వనజ ను కలెక్టర్ శ్యాంప్రసాద్ మరియు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించ వారిని శాలువాతో ప్రత్యేకంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ రాష్ట్ర డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్, సర్పంచ్ భారతి , సింగిల్ విండో అధ్యక్షులు రమణారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి రాము నాయక్, పశు సంవర్ధక అధికారి శుబదాస్, ఉద్యానవనధికారి చంద్రశేఖర్, ఏపీఎంఐపి అధికారి సుదర్శన్, తహసిల్దార్ మనోజ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, మండల నాయకులు శివశంకర్, నర్సింహులు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్ రెడ్డి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఆధ్వర్యంలో స్పార్క్ మూడు రోజుల శిక్షణ కార్యక్రమం

**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 03 :** అనంతపురం నగరం, జేఎన్టీయూలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ (RTIH) - అనంతపురం ఆధ్వర్యంలో SPARK (స్పార్క్) మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. స్టార్టప్‌లపై ఆసక్తి ఉన్న యువత, సైన్స్ మరియు ఇంజనీరింగ్ విద్యార్థులు, ఔత్సాహిక అంకురార్పణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉమ్మడి అనంతపురం, కర్నూలు జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు నూతన ఆలోచనల అభివృద్ధి, స్టార్టప్ స్థాపన దిశగా మార్గదర్శకత అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేఎన్టీయూఏ వైస్ చాన్స్‌లర్ డా. హెచ్.సుదర్శన్ రావు, జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, డిఐసి జిఎం శ్రీనివాస్ యాదవ్, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ప్రతాప్ రెడ్డి, ఎస్కేయు ఏఐసి ప్రతినిధి చంద్రమౌళి, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సిబ్బంది హాజరయ్యారు.



- అతిథులు తమ ప్రసంగాల్లో ఇన్నోవేషన్, స్టార్టప్ ఎకోసిస్టమ్, కొత్త వ్యాపారాల్లో అవకాశాలు, సాంకేతికత ప్రాధాన్యం వంటి అంశాలపై పాల్గొనేవారికి విలువైన సూచనలు అందించారు. యువత సృజనాత్మక ఆలోచనలను స్టార్టప్‌లుగా మలచేందుకు ప్రోత్సాహం అందిస్తూ భవిష్యత్ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.




రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ నిర్వాహకులు మాట్లాడుతూ, స్పార్క్ కార్యక్రమం ద్వారా ప్రాంతీయ యువతలో సృజనాత్మక ఆలోచనల పట్ల ఆసక్తి పెంపొందుతుందని, స్టార్టప్ రంగంలో వీరికి మార్గదర్శకత అందించడంలో ఈ వేదిక కీలక భూమిక పోషిస్తోందని పేర్కొన్నారు.

## రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

-.ఆర్.సి. ఏడీఏ శైలజ కుమారి,



**రాప్తాడు అంకుశం న్యూస్ డిసెంబర్ 3:** మండలంలోని రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణచైతన్య అన్నారు. బుధవారం అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్నా మీకోసం వారోత్సవాలు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ నీటి భద్రత, ప్రతి రైతుకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రీ పథకంలో యూనిక్ ఐడి ల నమోదు ద్వారా ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తాయన్నారు. డ్రిప్పు, స్ప్రింక్లర్ సేద్యం విస్తరణ, ఎస్సీ, ఎస్టీ రైతులకు 100% సబ్సిడీ, పది ఎకరాలలోపు రైతులకు 90 శాతం సబ్సిడీ ద్వారా డ్రిప్ మరియు స్ప్రింక్లర్లు రైతులు కొనుగోలు చేయవచ్చన్నారు. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా రైతులు సాగు పద్ధతులు మార్చుకుని పంటల మార్పిడి చేయాలన్నారు. రాగి ,జొన్న సజ్జ, కొర్ర వంటి డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేయాలన్నారు. ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకునే పరిష్కార మార్గంగా ప్రకృతి వ్యవసాయం పెద్ద ఎత్తున సాగు చేయాలన్నారు. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకం కింద ప్రభుత్వం నుండి మద్దతుగా రైతులు ఖాతాలలో రెండు విడతలుగా ఇప్పటికే మొత్తం రూ.14000 జమ చేశారన్నారు. రబీ పంట కాలం సంబంధించి పంటల బీమాకు రైతులు ప్రీమియం కట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ కృష్ణచైతన్య, ఏఈఓ సుజిత, రైతు సేవా కేంద్రం సిబ్బంది, ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అర్జీలను తక్షణమే పరిష్కరించాలి

- ప్రభుత్వ ప్రతిష్ట పెంచండి
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్





**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 3:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను వెంటనే అధికారులు పరిష్కరించాలని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పట్ల చిత్తశుద్ధితో అధికారులు పనిచేసే ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలని ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ అధికారులకు ఆదేశించారు

అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం మధ్యాహ్నం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంపై ఆయా శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో కలిసి సమీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులుపయ్యావుల కేశవ్ఈ సందర్భంగా యాదృచ్ఛికంగా పలు పీజిఆర్ఎస్ అర్జీల పరిష్కారాన్ని తనిఖీ చేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..

మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. పిజిఆర్ఎస్ ఇంప్రూవ్ అయితేనే ప్రభుత్వ ఇమేజ్ పెరుగుతుంది..లిగ్రీవెన్స్ సరైన విధంగా పరిష్కరించని అధికారులపై చర్యలు తీసుకోవాలి.. గ్రీవెన్స్ ఫిర్యాదులను అర్థరహితంగా పరిష్కరించరాదు..లిప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్ సిస్టం) కార్యక్రమం గురించి అందరికీ అర్థం కావాలి.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.. **ముఖ్యమంత్రి ఆదేశాలు క్షేత్రస్థాయిలో పక్కాగా అమలు చేయాలి.. : మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..**

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ జాయింట్ కలెక్టర్ డిఆర్ఓ మలోల ఇతర అధికారులు అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు పదోన్నతి

**రాప్తాడు అంకుశం న్యూస్ డిసెంబర్ 3:** పంచాయతీరాజ్ విభాగంలో 1995లో జూనియర్ అసిస్టెంటుగా చేరి ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్ గా రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందిస్తున్న కె. అచ్యుతానంద బాబుకు ప్రభుత్వం జి.ఎస్.డబ్ల్యూ.ఎస్. డిప్యూటీ ఎంపీడీఓగా పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీఓ అశోక్ బాబు, ఏఓ భానురేఖ, ఏపీఓ సావిత్రి, కార్యాలయ సిబ్బంది శాలువాతో సన్మానించి అభినందించారు.



## 1వ రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండ రామాలయానికి రూ.3.60 కోట్లు మంజూరు

- ఎమ్మెల్యేకు లేఖ పంపిన దేవాదాయశాఖ మంత్రి ఆనం
- ముఖ్యమంత్రి చంద్రబాబు, దేవాదాయశాఖ మంత్రి ఆనంకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి



**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 3:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి ఫలించింది. నగరంలోని మొదటి రోడ్డు శ్రీ కాశీవిశ్వేశ్వర-కోదండరామ స్వామి ఆలయ పునర్నిర్మాణానికి రూ.3.60కోట్ల దేవాదాయశాఖ మంజూరు చేసింది. ఈమేరకు మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు లేఖ పంపారు. జిల్లాలో అత్యంత ప్రాముఖ్యత కల్గిన ఈ ఆలయం పునర్నిర్మాణం చేపట్టాలని.. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మొదటి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. పురాతనమైన ఈ ఆలయానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న భక్తులు తరలివస్తుంటారు. ఈ నేపథ్యంలో ఆలయ పునర్నిర్మాణం చేయాలన్న కోరిక భక్తుల్లో కూడా ఉంది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి దేవదాయ శాఖ దృష్టికి ఈ అంశాన్ని పలుసార్లు తీసుకెళ్లారు. గత అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ఎమ్మెల్యే దగ్గుపాటి మంత్రి ఛాంబర్ కు వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఆలయానికి రూ.4.50కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆలయానికి సంబంధించిన ఫోటోలను ఇతర వివరాలను మంత్రికి సమర్పించారు. దీనిపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సానుకూలంగా స్పందించి.. ఆలయానికి నిధులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం, ప్రభుత్వ నిబంధన ప్రకారం రూ.3.60కోట్లు మంజూరు చేశారు. మిగిలిన 20శాతం నిధులు విరాళాల ద్వారా ప్రజలు అందించాలని తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే దగ్గుపాటికి లేఖ కూడా పంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయశాఖ మంత్రి ఆనం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల అభిప్రాయాలను గౌరవించి.. ఆలయ నిర్మాణానికి సహకరించినందుకు ధన్యవాదములు తెలిపారు. త్వరలోనే ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని.. జిల్లాలోనే ఈ ఆలయాన్ని అద్భుతంగా నిర్మిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## బిక్కవోలులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవం ముగింపు సందర్బంగా అన్న సమారాధన లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

- షష్ఠి మహోత్సవం ముగింపు సందర్భంగా విశిష్ట సేవలకు గుర్తుగా జ్ఞాపికలు





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 03:** బిక్కవోలులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవం ముగింపు సందర్భంగా అన్న సమారాధన లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అనంతరం శ్రీ కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్ఠి మహోత్సవం సందర్భంగా విశిష్ట సేవలు అందించిన రెవిన్యూ సిబ్బంది,మండల ప్రజా పరిషత్ సిబ్బంది,పోలీస్ వారిని,దేవాదాయ శాఖ సిబ్బంది,బిక్కవోలు పంచాయతీ సిబ్బంది ని,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులను సత్కరించి,జ్ఞాపికను అందచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల,గ్రామ కూటమి నాయకులు,అధికారులు, ఆలయ అర్చకులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిక్కవోలు మండల పరిధిలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 03:** బలభద్రపురం గ్రామంలో కర్రి వెంకటరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై, శస్త్ర చికిత్స చేయించుకున్నారు. ఈ నేపథ్యంలో కర్రి వెంకట రెడ్డి ని, వారి కుటుంబ సభ్యులను, నల్లమిల్లి భాస్కర్ రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ నేపథ్యంలో భాస్కర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను,గొలుగూరి అమ్మిరెడ్డి సతీమణి పార్వతి ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో పార్వతి కుటుంబ సభ్యులను, ద్వారంపూడి బాపిరెడ్డి సతీమణి సుబ్బయమ్మ ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో సుబ్బయమ్మ కుటుంబ సభ్యులను, కోనాల వెంకటరెడ్డి భార్య పార్వతి ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో పార్వతి కుటుంబ సభ్యులను, కొవ్వూరి బాపిరెడ్డి ఇటీవల మరణించారు. ఈ నేపథ్యంలో బాపిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి. వీరితోపాటు కొవ్వూరి వెంకట రామారెడ్డి (వైయస్ఆర్‌సీపీ గ్రామ శాఖ అధ్యక్షులు), సబ్బెళ్ళ సుజాత వీరరాఘవరెడ్డి (ఎంపీటీసీ సభ్యులు), కర్రి దుర్గారెడ్డి (వైయస్ఆర్‌సీపీ మండల ప్రచార కమిటీ అధ్యక్షులు), నల్లమిల్లి వెంకట కృష్ణారెడ్డి, గుబ్బల అలేఖ్య లాజర్ బాబు(శాప్ మాజీ డైరెక్టర్), కర్రి అచ్చిరెడ్డి (పంచాయతీ 4వ వార్డు సభ్యులు) తదితర వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు





**అంకుశం న్యూస్ హైదరాబాద్ డిసెంబర్ 3:** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ గారిని హైదరాబాద్ గవర్నర్ బంగ్లాలో బుధవారం మర్యాద పూర్వకంగా టిటిడి ఛైర్మన్బీఆర్ నాయుడు కలిసారు. ఈ సందర్భంగా గౌరవనీయులు గవర్నర్ గారిని స్వామి వారి శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థప్రసాదాలను టిటిడి ఛైర్మన్ అందించారు. టిటిడిలో భక్తులకు అందిస్తున్న అన్నప్రసాదాలు రుచికరంగా, నాణ్యంగా ఉన్నాయని, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలు భేషుగ్గా ఉన్నాయని గవర్నర్ అభినందించారు. గవర్నర్ స్వరాష్ట్రమైన త్రిపురలో శ్రీవారి ఆలయాన్ని నిర్మించాలని టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడును కోరారు. త్రిపురలో శ్రీవారి ఆలయానికి స్థలం కేటాయిస్తే ఆలయ నిర్మాణాన్ని టిటిడి చేపడుతుందని తెలిపారు.